జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం 16-11-2025 పేజీలు : 13



4లో..

## సేంద్రీయ ఎరువులకు ప్రాధాన్యతనివ్వాలి

- ఆయిల్ ఫామ్ సాగు ద్వారా అధిక లాభాలు - పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



# వారసంతతో వాహనదారుల చింత

- నిరుపయోగంగా కూరగాయల షెడ్లు
- వాహనదారులకు తప్పని తిప్పలు

గంగాధర ప్రతినిధి నవంబర్ 15 (ప్రజాజ్యోతి):

గంగాధర మండల కేంద్రంలోని బ్లాక్ ఏరియా ప్రాంతంలో ప్రతి శనివారం నిర్వహించే వారసంత వాహనదారులకు ఇబ్బందుగా మారింది. గంగాధర నుంచి బూరుగుపల్లి వెళ్ళే రహదారి కావడంతో లక్ష్మీదేవుపల్లి, నాగిరెడ్డిపూర్, బొమ్మకంటిపల్లి, బూరుగుపల్లి, గ్రామాలకు వెళ్ళే వాహనదారులకు ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ ప్రభుత్వ కార్యాలయాలకు సమస్యలతో వచ్చే వారికి ఇబ్బందిగా మారిందిని పలువురు వాపోతున్నారు. కూరగాయల విక్రయించడానికి షెడ్లు ఏర్పాటు చేసిన వ్యాపారులు రోడ్లపైనే వ్యాపారం చేసుకుంటున్నారు. దీంతో పలువురు షెడ్లు నిర్మించి ఉపయోగం ఏముందని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 7లో...



## కొత్తపల్లి బేకరీలో భారీ అగ్నిప్రమాదం

మిగతా 11లో...

సుమారు 10లక్షల ఆస్తి దగ్ధం

## భీమేశ్వర ఆలయంలో భక్తుల కోలాహలం

భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారుల చర్యలు

ఈవో రమాదేవి, సీఐ వీర ప్రసాద్ పర్యవేక్షణ



**వేములవాడ, నవంబర్ 15, (ప్రజాజ్యోతి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తుల కోలాహలం నెలకొంది. కార్తీక మాసం ముగుస్తున్న సందర్భంగా భారీగా భక్తులు ఆలయానికి విచ్చేశారు. భక్తుల రద్దీ పెరగడంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పలు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి, పట్టణ సీఐ వీర ప్రసాద్ తో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

మిగతా 5లో...

# పాఠశాలల అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ప్రతి జిల్లా అధికారికి రెండు ప్రభుత్వ పాఠశాలలు కేటాయింపు**

**నవంబర్ 22 నాటికి నిరుపయోగంగా ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలు అందించాలి**

**పాఠశాలల పర్యవేక్షణ, ప్రభుత్వ బ్యాంక్ ఖాతాల నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), నవంబర్-15:- జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాలల పర్యవేక్షణ, ప్రభుత్వ బ్యాంక్ ఖాతాల నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ శాఖలలో వినియోగించని బ్యాంకు ఖాతాలలో జమ చేసి ఉన్న ఆర్.బి.ఐ నుంచి వెనక్కి తీసుకునేందుకు కే.వై.సి వివరాలు, రిక్వెస్ట్ లెటర్ సంబంధిత శాఖలు అందించాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ 22 నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాల నుంచి ఆర్.బి.ఐ ఫ్రీజ్ చేసిన డబ్బులు వెనక్కి తీసుకునేందుకు కార్యాచరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వసతుల పనులు పూర్తి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని అన్నారు. ప్రతి జిల్లా అధికారికి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలని, రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరుతున్న సొంత ఇంటి కల

**ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్లు పూర్తి చేసుకోవాలి**

**మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ -అనంతారంలో ఇందిరమ్మ ఇంటిలో గృహ ప్రవేశం**

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ -ఇల్లంతకుంట లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ**

**హౌసింగ్ మోడల్ హౌస్ ప్రారంభం**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ - 15 (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంత ఇంటి కల నెరవేరుతున్నదని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఫిల్లర్ రూఫింగ్ తో ఖర్చు ఆదా ఈ సందర్భంగా ఇల్లంతకుంటలో ఉన్న 40, ఓబులాపూర్ లో 24 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేసి, ప్రొసీడింగ్స్ ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పంపిణీ చేశారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ కలిసి ప్రారంభించారు. ఇంటిలో ఉష్ణోగ్రత కొన్ని డిగ్రీలు తగ్గించేందుకు, స్లాబ్ నిర్మాణ ఖర్చు తగ్గించేందుకు ఫిల్లర్ రూఫింగ్ విధానంలో పూర్తి చేయడాన్ని చూసి అభినందించారు. అనంతారం గ్రామంలో గన్నెపల్లి అనూష అనే లబ్ధిదారు ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకోగా, నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. గృహ ప్రవేశం చేసి, లబ్ధిదారుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల స్వంత ఇంటి కల నెరవేరుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని వెల్లడించారు. నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. తుది దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసి, గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ శశికళ, హౌసింగ్ డీఈ ఖాజా ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుకు ఆర్థిక సాయం అందజేత



కోనరావుపేట:నవంబర్.15(ప్రజా జ్యోతి) కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన కూస రామిరెడ్డి పాడి రైతు గేదెలు విద్యుత్ షాక్ తో మృతి చెందగా రైతుకు భరోసాగా సెస్ సంస్థ ద్వారా 80 వేల రూపాయల చెక్కును సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అందజేశారు. ఈ సందర్భంగా సెస్ సంస్థ రైతులకు అన్ని విధాల సహకరిస్తుందని ఆపద సమయంలో రైతులకు మరియు విద్యుత్ వినియో దారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు ఇది సహకార సంస్థ అని దీనిని కాపాడుకునే బాధ్యత వినియోగదారు లకు ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో విద్యుత్ గ్రామ ప్రతినిధులు అమరం భాస్కర్ రెడ్డి, చెంచు దాంరెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,లైన్మెన్ రాములు సిబ్బంది సురేష్,గ్రామ పెద్దలు గోగు ప్రతాపరెడ్డి దొంతరవేణి శ్రీనివాస్,నల్ల గోవర్ధన్,కదిరె శ్రీనివాస్,వెంగలి తిరుపతి,గొర్ల శ్రీనివాస్,శీతల మోహన్ లు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు బియ్యం వితరణ



కోనరావుపేట: నవంబర్.15(ప్రజా జ్యోతి కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో గత మూడు రోజుల క్రితం అనుపాటి లింగారెడ్డి చిలువేరి ఎల్లయ్య మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు తెలుపగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి 50 కెజి ల బియ్యం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి జాగిరి శంకర్ యాదిరెడ్డి ఆనందం రాజిరెడ్డి అంజయ్య ప్రతాప రెడ్డి రఫీక్ రాజు పాల్గొన్నారు

# ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్,**

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ -15(ప్రజాజ్యోతి) గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా జయంతి వేడుకలను గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు. ఇక్కడ డీటీడబ్ల్యూఓ సంగీత, ఏఓ రాంరెడ్డి, డీఎం డబ్ల్యూఓ భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎల్డీఎం మల్లికార్జున రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన డీఈవో వినోద్ కుమార్



ఎల్లారెడ్డిపేట నవంబర్ 15( ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం రోజు మధ్యాహ్నం భోజన సమయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .భోజనా నాణ్యతల గురించి విద్యార్థులు అడిగి తెలుసుకుని వంట నిర్వాహకులకు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలల్లోని అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలన చేసి పాఠశాల పనితీరు ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణ సాధించాతకు కృషి చేయాలని ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు సూచన చేశారు.

# "మాల "చలో ఢిల్లీ యాత్ర పోస్టర్లు ఆవిష్కరించిన మాల సంఘాల నాయకులు



ఎల్లారెడ్డిపేట నవంబర్ 15( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాల సంఘం ఆవరణంలో హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్లు మాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, మాల సంఘం జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి ఎద్ధ రాజుకుమార్ ఆధ్వర్యంలో పోస్టర్లు కడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈనెల 26వ తారీఖున ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగే మాలల హక్కుల పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రొడ్డ రామచంద్రం, జగన్, సందీప్, పాటి దేవయ్య, సతీష్, సాయి చందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## రాజన్నపేటలో "ఆది శ్రీనివాస్ "కాలభైరవ ప్రతిష్టకు హాజరు ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్పు



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 15 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేటలో గత మూడు రోజులుగా కాలభైరవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను హంపి విద్యారణ్య విరూపాక్ష స్వామివారి చే ప్రత్యేక ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి శనివారం రోజు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, మరియు సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగా గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వందేమాతరం ర్యాలీ

### విద్యార్థులతో కలిసి సామూహిక వందేమాతరం ఆలపించిన బిజెపి నేతలు




**మానకొండూర్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి)**

వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రజల్లో దేశభక్తి పెంపొందించడమే లక్ష్యంగా శనివారం మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి మానకొండూర్ యూనియన్ బ్యాంకు వద్ద నుండి పల్లె మీద చౌరస్తా వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి మానవహారం గా ఏర్పడి సామూహిక వందేమాతర గీతం ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ హాజరై మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో ఊతం అందించిన వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నరేంద్ర మోడీ పిలుపుతో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, నాయకులు సొన్నకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్,ఉషకోయిల రమేష్, పోచంపల్లి శ్రీనివాస్, మీస రమణయ్య, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మార్కొండ రమేష్ పటేల్, మాచర్ల కోటేశ్వర్, తాళ్ల పెల్లి సంపత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి. కుటుంబాన్ని పరామర్శ

### మాజీ. ఎం.పీ.పీ .గోపగోని సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్. మండలంలోని. ఊసన్న పల్లె. గ్రామానికి చెందిన. కూస. రామయ్య .మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. శనివారం పరామర్శించి సంతాపం వెలబుచ్చారు. ఈయన వెంట. కాంగ్రెస్ పార్టీ. మైనార్టీ సెల్ మండల. అధ్యక్షుడు. ఎం.డి .రహీం ఖాన్ .కాంగ్రెస్ పార్టీ నాయకులు. బద్రి .ఆరేళ్ల రమేష్. తదితరులు. ఉన్నారు.

# ధర్మారంలో బీజేపీ నాయకుల సంబరాలు

### బీహార్ ఎన్నికల్లో బీజేపీ విజయం



**కోనరావుపేట: నవంబర్.15(ప్రజా జ్యోతి)**

బీహార్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ కూటమి సాధించిన సందర్భంగా బీజేపీ నాయకులు కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ని బస్టాండు ప్రాంతంలో సంబరాలు జరుపుకొన్నారు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ మాట్లాడుతూ బీహార్ ప్రజలు బీజేపీ కి అధికారం కట్టబెట్టారని అన్నారు అలాగే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ఎగరవేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్ ఉపాధ్యక్షులు చీకటి మధు ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ కోశాధికారి వేల్పుల తిరుపతి సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎక్కల దేవి జలంధర్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ దిలీప్ సాయి కృష్ణ తిరుపతి మైపాల్ విజయ్ పరశురాములు గణేష్ రమేష్ సుమన్ తదితరులు పాల్గొన్నారు

# పారమితలో డిజిటల్ లిటరసీ ఆర్ట్ ఎగ్జిబిషన్

**కరీంనగర్ టౌన్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)**

బాలల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో డిజిటల్ లిటరసీ ఆర్ట్ ఎగ్జిబిషన్ అత్యంత విజయవంతంగా రెండు రోజులపాటు నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.విద్యార్థులే తమ స్వతంత్ర ప్రతిభతో ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ మీడియా వంటి ఆధునిక అంశాలను విద్యార్థులు మోడల్స్, పోస్టర్లు రూపంలో ఆకర్షణీయంగా ఆవిష్కరించారు. అదేవిధంగా, విద్యార్థుల సృజనాత్మకత, కళాత్మక చాతుర్యాన్ని ప్రతిఫలించే వివిధ రకాల చిత్రాలు, చిత్రకళా కృతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇవి తల్లిదండ్రులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి .కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద్ రావు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ



ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, ఆర్ట్ టీచర్ చిరంజీవి చారి, కంప్యూటర్ ఉపాధ్యాయులు ఎ. సతీష్, ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం



**తంగళ్ళపల్లి నవంబర్ 15: (ప్రజా జ్యోతి)**

తంగళ్లపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇంచార్జిలుగా జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కష్టపడాలని అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కోలా ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్, మహిళా మండల అధ్యక్షులు కొడం భవిత, జిల్లా కోశాధికారి రామలింగారెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గంతో కేసులు పరిష్కారం

### జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ

**సుల్తానాబాద్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి)**

లోక్ అదాలత్ లో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో శనివారం జడ్జి దుర్గం గణేశ్ స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని, ఇరు పక్షాల అంగీకారంతో కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. స్పెషల్ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, ప్రమాదాలు, చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి (54) కేసులు పరిష్కరించారని కోర్టు




అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏపీపీ శ్యాం ప్రసాద్ రావు, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు మాడూరి ఆంజనేయులు, చీకటి సంతోష్ కుమార్, న్యాయవాదులు ఆలూరి శ్రీనివాస రావు, వొడ్నాల రవీందర్, ఆకారపు సరోత్తం రెడ్డి, అవునూరి సత్యనారాయణ, జోగుల రమేష్,,, సామల రాజేంద్ర ప్రసాద్, వేముల స్నేహ, మడూరి పృథ్వీ, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువులకు ప్రాధాన్యతనివ్వాలి

### ఆయిల్ ఫామ్ సాగు ద్వారా అధిక లాభాలు - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం జిల్లా ఉద్యాన, వ్యవసాయ, జిల్లా సహకార, ప్యాక్ తిరుమల ఆయిల్ కెం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు ముందుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ...రైతులు వరితో పాటు ఆరుతడి పంటలకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఆరుతడి పంటల ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చునని పేర్కొన్నారు. నిత్యం వరి వేయడం ద్వారా భూమిలో ఉన్న సారవంతం పూర్తిగా పోయి భూములు సౌడు భూములుగా మారుతున్నాయని అన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా భూములు సారవంతంగా మారే అవకాశాలు ఉన్నాయని అధిక యూరియా వాడడం ద్వారా దిగుబడులు సైతం తగ్గుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు ఉన్న భూములలో కొంత భాగం ఇతర పంటలకు మార్చుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు శాస్త్రజ్ఞుల సూచనల మేరకు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఖర్చు తక్కువగా ఉండి ఆదాయం ఎక్కువగా వస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో 35 సంవత్సరాలు లాభాలు అర్జించవచ్చునని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను ఉచితంగా అందిస్తుందని 90 శాతం సబ్సిడీపై డిప్ ఇరిగేషన్ అందిస్తుందని పేర్కొన్నారు. చీడ పీడల బెడద ఉండదని తుఫాను లాంటి వాటిని సైతం తట్టుకుంటుందని, మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలు వేసుకోవచ్చు అని సూచించారు. అలాగే రైతులందరూ వాతావరణానికి అనుగుణంగా అనురాధ కార్తిలోనే నార్లు పోయాలని రైతులను కోరారు. అలుకుడు ద్వారా దిగుబడి ఎక్కువ వస్తుందని సూచించారు. అతి పెద్ద భారతదేశంలో 150 కోట్ల రైతంగం ఉన్నప్పటికీ ఫామ్ ఆయిల్ ను పక్క దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నయని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ ద్వారా రైతులకు ఒక్క ఎకరాకు ఒక లక్ష రూపాయల ఆదాయం చేపడుతుందని పేర్కొన్నారు. రైతులు నానో యూరియాను వినియోగించాలని దీని ద్వారా సత్ఫలితాలు ఉన్నాయని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గం లో 60 వేల కోట్ల రూపాయల రైతు బోనస్ ను అందించామని ప్రస్తుత సీజన్ లో అది 100 వేలకోట్లకు చేరుకునే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో పాలించిన పాలకులు, రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ప్రస్తుతం రైతుల వద్దకు వచ్చి కపట ప్రేమ మొసలి కన్నీరు కారుస్తున్నారని అలాంటి వారిని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. జిల్లా ఉద్యాన శాఖ, తిరుమల ఆయిల్ కం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మోహన్ రావు సీఈఓ రమేష్ చిలక సతీష్ పన్నాల రాములు అన్నామనేని మాధవరావు దేవేందర్ రావు వ్యవసాయ జిల్లా అధికారి మండల అధికారులు ఆయిల్ కంపెనీ అధికారులు సింగిల్ విండో కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతుల తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగాల మార్గదర్శి గా నిలుస్తున్న టాస్క్ సెంటర్

### తొమ్మిది మంది విద్యార్థినులకు టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీలో ఉద్యోగాలు లభ్యం






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్-15:-**

తెలంగాణ ప్రభుత్వం స్థాపించిన టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నోలెడ్జ్) రీజనల్ సెంటర్ పెద్దపల్లి, జిల్లా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఉద్యోగ అవకాశాలను అందిస్తూ ప్రశంసలు అందుకుంటోంది. వివిధ కోర్సులలో శిక్షణ పొందిన యువత ప్రముఖ సంస్థల్లో నియామకాలు పొందడం వరుసగా కొనసాగుతోంది. ఇటీవల టాస్క్ శిక్షణలో భాగమై ఇంటర్వ్యూలకు హాజరైన తొమ్మిది మంది విద్యార్థులు, టెలిపర్ఫార్మెన్స్ సంస్థలో కాంటెంట్ మోడరేటర్ హోదాలో ఎంపిక కావడం విశేషం. వీరిని యూట్యూబ్ ప్రాజెక్ట్‌లో నియమించ చనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు1. మినిషా ఒడ్నాల (గోదావరిఖని)ఎమ్మెస్సీ ,(స్టాటిస్టిక్స్) పూర్తి చేసిన మినిషా, టాస్క్ అందించిన శిక్షణతో ఇంటర్వ్యూలో మెరుగైన ప్రతిభ చూపింది. చేరిక తేదీ: ఆగస్టు 25, 2025కంపెనీ స్థలం: డిఎల్ఎఫ్ గచ్చిబౌలి, హైదరాబాద్2. సింధుజా గుర్రాల (హనుమంతునిపేట, పెద్దపల్లి)బిటెక్ ,(ఈసీఈ) (2025) చేసిన సింధుజా, టెక్నికల్ శిక్షణ మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలలో మార్గదర్శకతతో రాణించింది. చేరిక తేదీ: సెప్టెంబర్ 2025కంపెనీ స్థలం: డిఎల్ఎఫ్ గచ్చిబౌలి, హైదరాబాద్3. పెస్క సాయి సింధు (పెద్దపల్లి)బీటెక్ (సిఎస్సి) (2025) చేసిన సాయి సింధు, పరిశ్రమ అవసరాలకు తగ్గ శిక్షణతో కంపెనీ ఇంటర్వ్యూలో విజయాన్ని సాధించింది. చేరిక తేదీ: జూలై 16, 2025కం పెనీ స్థలం: హైదరాబాద్, డిఎల్ఎఫ్ గచ్చిబౌలి4. పేరు: వేల్పుల సాయి రాణి తండ్రి పేరు: వేల్పుల సుభాష్చి రునామా: ఎక్లాస్‌పూర్, మంథని, పెద్దపల్లి. విద్య: కంప్యూటర్ సైన్స్ టాస్క్ రిజిస్టర్ చేయబడింది: 1/09/2025 కంపెనీ: టెలిపెర్ఫార్మెన్స్ స్థానం: గేట్3, డిఎల్ఎఫ్ బిల్డింగ్, గచ్చిబౌలి పాత్ర:కంటెంట్ మోడరేటర్ ( క్లయింట్ - యూట్యూబ్) ట్రెనింగంఉద్యోగం వైపు తొలి అడుగుటాస్క్ పెద్దపల్లి కేంద్రంలో అందించే శిక్షణా కార్యక్రమాలు యువతకు ఉద్యోగ అవకాశాలకు దారితీసే వంతెనగా నిలుస్తున్నాయి. టాస్క్ సెంటర్‌లో కంప్యూటర్ స్కిల్స్, కమ్యూనికేషన్ %ద% సాఫ్ట్ స్కిల్స్, పరిశ్రమలకు అనుగుణమైన ఉద్యోగ కోర్సులు,కెరీర్ గైడెన్స్ వంటి అనేక కార్యక్రమాలు అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులు ఈ కేంద్రం ద్వారా లబ్ధిపొందుతున్నారు. టాస్క్ కేంద్ర ప్రతినిధులు మాట్లా డుతూ,"జిల్లా యువత తమ కృషితో మంచి సంస్థల్లో ఉద్యోగాలు పొందడం ఆనందం కలిగిస్తోంది. ఇంకా ఎక్కువ మందికి శిక్షణ అందించి, వారిని ఉద్యోగ అవకాశాలకు దారి తీసేందుకు కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. పెద్దపల్లి జిల్లా యువతకు టాస్క్ రీజినల్ సెంటర్ ఆదర్శవంతమైన వేదికగా ఎదుగుతోంది. ఈ సెంటర్ సాయంతో ఉద్యోగాలు పొందుతున్న విద్యార్థులు, ప్రాంతీయంగా టాస్క్ ప్రభావాన్ని మరింత బలపరుస్తున్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు.

## పంట పొలాల్లో మిడ్ మానేరు నీరు రాకుండా చర్యలు చేపట్టాలి

**ముంపు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి**

**బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**



**వేములవాడ, నవంబర్ 15, (ప్రజాజ్యోతి):**

పంట పొలాల్లోకి మిడ్ మానేరు నీరు రాకుండా చర్యలు చేపట్టాలని వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారంజిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మిడ్ మానేర్ బ్యాక్ వాటర్ పట్టా భూములలోకి చేరాయని, దీంతో వరి కోతల సమయంలో వరి పొలాలు, పత్తి చేనులు నీటిలో మునగడం ద్వారా రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. వెంటనే ఆ పంట పొలాలను సందర్శించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ముంపు గ్రామాలలో ఉన్నటువంటి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, నిర్వాసితులకు ఇస్తామని చెప్పిన ఐదు లక్షల నాలుగు వేల రూపాయలను ఇవ్వాలన్నారు. నిర్వాసితులకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్ ,లింగంపల్లి శంకర్, జింక అనిల్, ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండె కర్ల లక్ష్మణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గోనె భాస్కర్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు సంతోష్ యాదవ్, యువమోర్చా మండల అధ్యక్షులు నాంపల్లి అరవింద్, ఎర్రం లక్ష్మీనరసు, చింతకుంట నరసయ్య, పోచంపల్లి భాను, మర్రిపెద్ది వికాస్, రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు..

**చొప్పరి సదానందం**



**ముత్తారం నవంబర్ ,15 (ప్రజా జ్యోతి)**

మండలంలోని వివాహ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపా ధ్యక్షు లు చొప్పరి సదానందం శనివారం రోజు కేశనపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుక దేవేందర్, అదే గ్రామానికి చెందిన బండి రవీందర్ కుమారుని వివాహానికి మరియు పోతారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుకుమార్ కూతురు, వివాహ వేడుకల్లో పార్టీ కార్యకర్తలతో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

**ఎలిగేడు నవంబర్ 15( ప్రజా జ్యోతి):**



ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామంలో శనివారం ప్రధాన కూడలి వద్ద కరీంనగర్ జిల్లా చొప్పదండి గ్రామానికి చెందిన పెద్దిల్లి సుధీర్(50) సం. ఇసుక ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు. ఎలిగేడు ఎస్ఐ మధుకర్ తెలిపిన వివరాల మేరకు గర్రెపల్లి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతి ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ. దినచర్యలో భాగంగా ఈరోజు ఉదయం 8.10 సమయంలో తన స్వగృహం నుండి బైక్ పై వెళ్తున్న సమయంలో గర్రెపల్లి నుండి అతివేగంగా అజాగ్రత్తగా ఇసుక ట్రాక్టర్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నవంబర్ 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**72 వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టరును ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్,-15** నవంబర్ 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు72వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సహకార సంస్థల ద్వారా ఆత్మనిర్భర్ భారత్ అనే నినాదంతో సహకార వారోత్సవాలు వారం రోజుల పాటు ఒక్కో అంశంతో నిర్వహించబడతాయని తెలిపారు. నవంబర్14న ర్యకలాపాల సామర్థ్యం, బాధ్యత, పారదర్శకతను పెంపొందించడానికి జిటలైజేషన్ ప్రోత్సాహం, నవంబర్15న త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయం-పరిశోధన, శిక్షణ ద్వారా సహకార విద్య పరివర్తన నిర్వహిస్తామని అన్నారు.నవంబర్16న సహకార సంఘాల ద్వారా గ్రామీణాభివృద్ధిని బలోపేతం చేయడంనవంబర్ 17న భారతదేశ సహకార సంస్థలకు జాతీయ సహకార విధాన వ్యవస్థ, నిర్మాణాత్మక ఆచరణ ఉంటుందని తెలిపారు. నవంబర్18న సహకార వ్యవస్థాపకత ద్వారా హస్తకళలు, చేనేత, కార్మిక, మత్స్య సంపదతో సహా యువత, మహిళలు బలహీన వర్గాల సాధికారత సాధించాలని అన్నారు.నవంబర్19న టూరిజం, ఆరోగ్యం, గ్రీన్ ఎనర్జీ రంగాలలో సహకార సంస్థలు-కిచెన్ వంటి కొత్త రంగాల్లో సహకార సంఘాల విస్తరణ, నవంబర్20న ప్రపంచ పోటీ శక్తికి అనుగుణంగా సహకార వ్యాపార నమూనాలలో ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఉండేందుకే బండి సంజయ్ ఆరాటం

**అందుకే సైకిల్ ల పంపిణీ. బీజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**



**తిమ్మాపూర్ నవంబర్ 15 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పేదలకు అండగా ఉండేందుకు ఎల్లప్పుడూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరాటపడుతుంటాడని, కరీంనగర్ జిల్లా బీజేపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మోదీ గిఫ్ట్ పేరిట బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నటువంటి సైకిల్ లను శనివారం పర్లపల్లి పాఠశాల లో స్థానిక హెచ్ ఎం దేవరాజం అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా పాఠశాల విద్యార్థులకు 18 సైకిల్ లను పంపిణీ చేసారు. ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లలో చదువుతున్నటువంటి వారంతా పేద విద్యార్థులేనని అన్నారు. వారికి సైకిల్ కొనడమనేది ఆర్థికంగా భారం అనే విషయం దృష్ట్యా వారికి సైకిల్ లను ఉచితంగా అందిస్తే చదువు మానేయకుండా ఉంటారనే ఉద్దేశ్యం తోనే సైకిల్ లను ఇస్తున్నట్లు తెలిపారు. సైకిల్ లతో పాటుగా పరీక్ష ఫీజులు కూడా చెల్లించడమనేది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు.దేశం లో ఎవ్వరూ కూడా ఇటువంటి కార్యక్రమం చేపట్టినట్లు లేదని అన్నారు.ప్రభుత్వ పాఠశాల లోనే చదువుకునేలా తల్లిదండ్రులు ఆలోచించాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సహాయ కార్యక్రమాలు చేపట్టెందుకు బండి సంజయ్ సిద్ధం గా ఉన్నారని తెలిపారు. సైకిల్ ల పంపిణి లో చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.మండల అధ్యక్షులు సుగుర్తిజగదీ శ్వరాచారి,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఐల రాజశేఖర్,సీనియర్ నాయకులు కరివేద జగన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, పిట్టల మహేష్, గట్టు రాజు, బీజేపి కార్యకర్తలు, గ్రామస్తులు, పాఠశాల బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు -మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ -15 :** డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు నష్టాల పట్ల జిల్లాల విస్తృతంగా ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 8 నుంచి 10వ తరగతి చదివే పిల్లలకు, ఇంటర్ పిల్లలకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల పై అవగాహన కల్పించాలని అన్నారు. టీనేజ్ పిల్లల వ్యవహార శైలి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతర పరిశీలిస్తూ ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సాధికారిత సంఘం పటిష్టతకు సభ్యత్వ నమోదు

**బీసీలందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి - కొండ దేవయ్య, పొలాస నరేందర్**



**వేములవాడ, నవంబర్ 15, (ప్రజా జ్యోతి):** బీసీ సాధికారిత సంఘ పటిష్టతకుగ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బీసీ డిసెంబర్ 12వ తేది నుండి తెలంగాణ రాష్ట్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు గౌరవ అధ్యక్షుడు కొండ దేవయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోలాస నరేందర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ సాధికారిత సంఘం బలోపేతంకై, ఐక్యతకు, బీసీ హక్కుల సాధనకు, సమస్యలపై సమిష్టిగా పోరాడుటకు బీసిలందరు సభ్యత్వ నమోదు చేసుకోవాల న్నారు బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా,విద్య, ఉపాధి, ఉద్యోగ పరంగా తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుటకు, జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా రావాల్సిన కోటాను, బడ్జెట్లో రాల్సిన వాటాను సాధించుకొనుటకుఐక్యమత్యంతో పోరాడాలని తెలిపారు.బీసీ హక్కులను సంపూర్ణంగా,శాస్త్రీయంగా,చట్టబద్ధంగా,రాజ్యాంగ బద్ధంగా సాదించుకొనుటకు అట్టి సభ్యత్వ నమోదు కార్యక్రమం వేములవాడ పుణ్యక్షేత్రం నుండే ప్రారంభమగునని పేర్కొన్నారు మొదటి విడతలో రాష్ట్రంలో లక్ష సభ్యత్వాల నమోదుకై లక్ష్యం పెట్టుకున్నామని, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం సభ్యులు, నేతలు చురుకుగా పాల్గొని నిర్ణీత గడువులోపున సభ్యత్వాలను పూర్తి చేయాలన్నారు. బీసీ హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటాల్లో బీసీ సాధికారిత సంఘం సభ్యులు,నేతలు చురుకుగా పాల్గొనాలని, బీసీలం మన హక్కుల కోసం పోరాడక పోతే,పాలకవర్గాలు ఎప్పటికీ అధికారాన్ని బీసీలకు అప్పగించారని, మన బీసీ బిడ్డల భవిష్యత్ కోసం, మన హక్కులను సాధించుకోవడం కోసం బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. జనాభా దామాషా ప్రకారం రావాల్సిన హక్కులకై,న్యాయపోరాటం,రాజకీయ పోరాటం చేయకుంటే,రేపటి తరాలకు మనం అన్యాయం చేసినవాళ్ళమగుదుమని,బీసీ ఉద్యమాన్ని అణగదొక్కాలని,మనయూ స్వరాన్ని అణచి వేయడానికి పన్నుతున్న బీసీ వ్యతిరేకులు కుట్రలను,కుతంత్రాలనుయ పన్నుతుంటే,మౌనంగా ఉండకుండా ఎదిరించాల్సిన బాధ్యత మనపైన ఉన్నదనీ,బీసీ ఓట్లతో గెలుపొందిన నేతలు బీసీ రిజర్వేషన్ల అమలు చాతకాకుంటే,రాజీనామా చేయాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని,కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ బిల్లులు పార్లమెంటులో చర్చకు ప్రవేశపెట్టాలని ముక్తకంఠంతో డిమాండ్ చేద్దామని,బీసీ బిల్లులు పార్లమెంటులో ప్రవేశ పెడితే,బిల్లులకు మద్దతిచ్చే మిత్రులెవరో,వ్యతిరేకించే ద్రోహు లెవరో తెలుస్తుందని అన్నారు.

## భీమేశ్వర ఆలయంలో భక్తుల కోలాహలం

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారుల చర్యలు**

**ఈవో రమాదేవి, సీఐ వీర ప్రసాద్ పర్యవేక్షణ**

**వేములవాడ, నవంబర్ 15, (ప్రజాజ్యోతి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తుల కోలాహలం నెలకొంది.కార్తీక మాసం ముగుస్తున్న సందర్భంగా భారీగా భక్తులు ఆలయానికి విచ్చేశారు. భక్తుల రద్దీ పెరగడంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పలు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగాఆలయ ఈవో రమాదేవి, పట్టణ సీఐ వీర ప్రసాద్ తో కలిసి ఆలయ పరిసర



ప్రాంతాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కోడె బుకింగ్ క్యూలైన్, ఉచిత దర్శనం, రూ.300 ప్రత్యేక దర్శనం, లడ్డు కౌంటర్, ప్రోటోకాల్ ఆఫీస్ వంటి ముఖ్యమైన ప్రాంతాలను పరిశీలించారు. భక్తుల సౌకర్యాల విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్లా గౌడ్, డిఈ. రఘునందన్, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ**



**వేములవాడ, నవంబర్ 15, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 19 మంది లబ్ధిదారులకు 7లక్షల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. రూరల్ మండల పరిధిలో అర్హులైన 10 మంది లబ్ధిదారులకు 3. 48 లక్షల విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. అర్బన్ మండల పరిధిలో 6 లక్షల విలువ గల 16 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్ఓసిల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూహ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే, ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 19 న బూత్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**బీజేపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

**తిమ్మాపూర్ నవంబర్ 15 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామం లో శనివారం బీజేపీ మండల శాఖ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈనెల 19 న హుజురాబాద్ లో జరిగే కరీంనగర్ పార్లమెంట్ స్థాయి బూత్ కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా బీజేపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిపిలుపునిచ్చారు. మండలం లోని పర్లపల్లి గ్రామం లో శనివారం మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా త్వరలో జరగబోయే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్లమెంట్ పరిధిలోని కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామం నుండి బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా కార్యకర్తలతో బీజేపి రాష్ట్ర నాయకత్వం తో పాటుగా కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ సమ్మిలితం కానున్నారని తెలిపారు. రెండేళ్లుగా అధికారం లో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధ పాలనపై ప్రజలకు వివరించేలా కార్యకర్తలకు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీల పరంగా ప్రజలకు ఏమాత్రం న్యాయం జరగడం లేదని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ప్రజలకు వివరించి ఎండగట్టుతామని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150



జయంతి సందర్భంగా పార్లమెంట్ స్థానిక ఎంపీ ఆధ్వర్యంలో పరిధిలో జరగబోయే పాదయాత్ర లో కార్యకర్తలు, ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ప్రతీ గ్రామం లో అలాగే మండల స్థాయిలో గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, సీనియర్ నాయకులు కరివేద జగన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి తాళ్లపెల్లి రాజు, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఐల రాజశేఖర్, బూర్గు శ్రీనివాస్ రెడ్డి, వేల్పుల ఓదయ్య, బూత్ అధ్యక్షులు గట్టు రాజు, బుడిగె మహేష్, పిట్టల మహేష్, జాడి రాజు, సుద్దాల సతీష్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, మూడపల్లి కుమార్, గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకోవాలి

**ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్**

**సుల్తానాబాద్, నవంబర్ 15( ప్రజా జ్యోతి):** విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు కోడం అజయ్ అన్నారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శనివారం పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను ప్రారంభించారు. జిల్లా లోని వివిధ పాఠశాల నుంచి 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, లక్ష్యం దిశగా ముందుకు



సాగాలని, టేబుల్ టెన్నిస్ ఆడడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుందని అన్నారు. గెలుపోట ములు సమానంగా తీసుకోవాలని, రాష్ట్రస్థాయిలో విజయం సాధించి మంచి పేరు తీసుకురా వాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియేషన్ కోశాధికారి గోపికృష్ణ, సహాయ కార్యదర్శిప్రణయ్, తిరుపతి, పీఈటీలుఆసియా, శేఖర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం వనభోజనాలు

**కోనరావుపేట: నవంబర్. 15(ప్రజాజ్యోతి)**




అగ్రహారం హనుమాన్ దేవస్థానం ఆవరణలో ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యం లో కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమం నిర్వహిస్తామని కొనరావుపేట మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు సిద్దం శెట్టి శ్రీనివాస్ గుప్తా తెలిపారు ఈ సందర్భంగా జిల్లా లోని ఆర్య వైశ్య కుటుంబ సభ్యులు సతి సమేతంగా ఇట్టి వనభోజన కార్యక్రమానికి హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు

# కరీంనగర్‌లో ఆరుగురు కాపర్‌వైరు దొంగల అరెస్టు

**రూ.20 లక్షల విలువైన దొంగిలించిన సొత్తు స్వాధీనం**




**కరీంనగర్ క్రైం, నవంబర్ 15, ప్రజాజ్యోతి:** కరీంనగర్ జిల్లా గ్రామీణ ప్రాంత పరిధిలో గత కొన్ని నెలలుగా వరుసగా జరుగుతున్న కాపర్ వైర్ల దొంగతనాలకు చెక్ పెడుతూ పోలీసులు ఆరుగురు దొంగలను అరెస్ట్ చేసినట్లు శనివారం కరీంనగర్ రూరల్ ఏసిపి విజయకుమార్ తెలిపారు. పరిశ్రమలు, వ్యవసాయ బావులు, విద్యుత్ యార్డులు, నిర్మాణ ప్రాంతాల్లో కాపర్ వైర్ల చోరీలు పెరగడంతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏసిపి వెల్లడించారు. వివరాల ప్రకారం అరెస్టు చేసిన నిందితులు రాత్రి వేళ గస్తీ తక్కువగా ఉన్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని కాపర్ వైర్లను కట్ చేసి మోటార్‌సైకిళ్లపై తరలించేవారని విచారణలో తెలిసింది. ఆపై వాటిని స్క్రాప్ వ్యాపారులకు విక్రయిస్తూ భారీ లాభాలు పొందుతున్నట్లు తెలిపారు. నిందితుల కదలికలను గుర్తించిన పోలీసులు దాడులు జరిపి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారని వారి వద్ద నుంచి సుమారు రూ.20 లక్షల విలువైన కాపర్ వైర్లు, కట్ చేసే పరికరాలు, మోటార్‌సైకిళు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టుబడిన వారిలో మనుపాటి శేఖర్ (36), మనుపాటి సంజీవ్(26), ఉండాటి మహేశ్ (27), బోదాసు కుమార్(33), సాగర్ల రంజిత్ (36), బొడిగె సంపత్ (రిసీవర్) (42) ఉన్నారు, వీరిపై12 కాపర్, కరెంట్ మోటార్ వైర్ దొంగతనాలు, 3 పశువులు, పందులు, గొర్రెలు-మేకల దొంగతనాల కేసుల మొత్తం 15 కేసులు ఉన్నాయి, పోలీసులు మిస్టరీని ఛేదించి ఆరుగురు నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి ఒక బొలెరో వాహనం ఒక అశోక లేల్యాండ్ వాహనం, ఒక మోటార్ సైకిల్, 3 క్వింటాళ్ల కాపర్ వైరు మొత్తం కలిపి సుమారు రూపాయలు ఇరవై లక్షల వరకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు, పరారీలో ఉన్న మిగిలిన 8 మంది నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. దొంగతనాల నివారణకు పర్యవేక్షణ పెంచినట్లు తెలిపిన అధికారులు, ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారమివ్వాలని సూచించారు. ఈ సందర్భంగా కేసును ఛేదించిన ఏ. ప్రదీప్ కుమార్ (సిఐ చొప్పదండి), సంజీవ్ (ఇన్స్ పెక్టర్ మానకొండూర్), నరేష్ రెడ్డి (ఎస్ఐ), వంశీ కృష్ణ (ఎస్సై చొప్పదండి) మరియు సిబ్బంది అనిల్, రాజ్ నాయక్, హేమసుందర్, శ్రీనివాస్, హసనోద్దీన్ (హెచ్.సి), రవీందర్ సి.సి.ఎస్., సృజన్ తదితరులను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు.

## నూతన సిలబస్ పై విద్యార్థులకు అవగాహన

**గోదావరిఖని , నవంబర్ 15(ప్రజా జ్యోతి)**

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో విస్తృతోపన్యాసం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.చి.హెచ్ మారుతి విద్యార్థులకు నూతన పాఠ్యక్రమం పై అవగాహన కల్పించారు.ఆంగ్ల అధ్యాపకులు డా.అమ్మినేని సురేష్ సభకు స్వాగతం పలికారు.వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివ రావు మాట్లాడుతూ నిష్ణాతులైన అధ్యాపకుల సూచనలు,సలహాలతో విద్యార్థులు నూతన పాఠ్య పుస్తకాలు,అందులోని విషయాల పట్ల సమగ్ర సమాచారం సేకరించుకోవాలని ,భయాందోళన వదిలి విశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.ముఖ్యవక్త డా.మారుతి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలు,వాటిలోని ఆంగ్ల సాహిత్యాన్ని సులభతరంగా అధ్యయనం చేయడం,కవి హృదయాన్ని వివరించారు.కొత్త సిలబస్ ను చూసి ఆందోళన చెందకుండా,క్షుణ్ణంగా చదువుకొని పరీక్షల్లో ఉత్తమ మార్కులు పొందడానికి కొన్ని సలహాలు,సూచనలు అందజేశారు.ఆంగ్ల విభాగాధిపతి డా.జీ.సుబ్బారావు మొదటి సంవత్సరం విద్యార్థులకు నూతన సిలబస్ పై అవగాహన కల్పించారు.

## ఆవునూరి గ్రామం నుంచి బీసీ బలం చలో కామారెడ్డికు 21 మంది బీసీ యువకుల ప్రస్థానం

**ముస్తాబాద్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి):**



ముస్తాబాద్ మండలం ఆవునూరి గ్రామానికి చెందిన బీసీ బిడ్డలు "బీసీ బలం బీసీ దళం" అంటూ చలో కామారెడ్డి కార్యక్రమానికి ఉత్సాహంగా బయలుదేరి వచ్చారు. కులానికి, మతానికి బానిసలు కాదు బీసీ హక్కుల కోసం ఐక్యంగా నిలబడతామని సంకల్పిస్తూ గ్రామం నుంచి 21 మంది ఒకే బస్సులో తరలి వచ్చారు.ఈ ప్రయాణంలో పాల్గొన్న వారి పేర్లు: ఆంధ్ర శివ, చందు, కార్మిక జిల్లా అధ్యక్షుడు జీ.ఎస్. బిక్షపతి ముదిరాజ్, బోయిని గంగాధర్, పిట్ల రాజు, గోపన్నగారి శ్రీనివాస్, గోపన్నగారి వెంకట్రాజ్యం, నాసారం యాదయ్య, నక్క దాసరి యాదగిరి, కటకం ఎల్లయ్య, ఎల్. సాలి నరసయ్య, తోట అశోక్, బందిరి నర్సయ్య, లోకల్ అంజయ్య, కాసారపు దేవయ్య, ఆంధ్ర పో. శ్రావణ్, దొల్లి రాకేష్, ఎం.డి. సలీం, పోలా అంజా గౌడ్, దాదే జూ చంద్రశేఖర్ గౌడ్, పందిరుల పిల్ల గౌడ్, బండి అశోక్ గౌడ్."అన్నా నేనున్నాను నీ తోడు" అనే నినాదంతో ప్రతి ఒక్క బీసీ బిడ్డ ఐక్యంగా ముందుకు రావడం గ్రామంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. బీసీ హక్కుల సాధన కోసం తొలి అడుగు వేస్తూ ఆవునూరి గ్రామం గర్వపడేలా నిలిచారు.

## జమ్మికుంట లో రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు... మున్సిపల్ కమిషనర్

**జమ్మికుంట, నవంబర్15 ( ప్రజాజ్యోతి ):**




జమ్మికుంట పట్టణంలో రైల్వే బ్రిడ్జి క్రింద ఇరు వైపులా రోడ్డు పైకి షాపులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. వాహదారులకు ఎలాంటి ఇబ్బంది వాటిల్లకుండా సెట్ బ్యాక్ బార్డర్ లో షాపుల నిర్వహణ చేయాలని సూచించారు. బస్టాండ్ దగ్గర ఉన్న షాపుల యజమానుల వాహనాల పార్కింగ్ సక్రమంగా చేపించాలని పేర్కొన్నారు. శనివారం బ్రిడ్జ్ క్రింద ఇరు వైపులా షాపులను బ్రిడ్జ్ క్రింద పర్య వేక్షించినారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్ , సదానందం, టిపిబిఓ దీపిక , టౌన్ ప్లానింగ్ సిబ్బంది మాధవ్, రామరాజు తో పాటు పారిశుద్య జవానులు పలువురు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో కూలీ మృతి

**ముస్తాబాద్' నవంబర్ 15( ప్రజా జ్యోతి ):**



ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామానికి చెందిన బద్ది జయసింహారెడ్డి (65) తండ్రి మల్లారెడ్డి, 14 శుక్రవారం రోజున ఉదయం 11 గంటల సమయంలో తమ పొలానికి వెళ్లి వ్యవసాయ పనులు చేస్తుండగా దురదృష్టవశాత్తు బోరు మోటార్ వైరు తగిలి కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ విషయమై మృతుడి కుమారుడు బద్ది భానుచందర్ రెడ్డి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.

## ఈ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా పట్టించుకోని అధికారులు

**ఎలిగేడు నవంబర్ 15 (ప్రజా జ్యోతి):**



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో ఓ ఇంటి నిర్మాణానికి గ్రామపంచాయతీ అనుమతుల లేకుండానే నిర్మాణాలు జరుగుతున్నాయి. అక్రమ నిర్మాణాలను అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. గ్రామపంచాయతీ పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి అని తెలిసిందే. గ్రామాల్లో రెండు మూడు అంతస్తుల భవనాలకు అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై పట్టించుకునే నాధుడే లేక గ్రామంలో విచ్చలవిడిగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి.అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమ నిర్మాణాలకు. అడ్డు అదుపు లేకుండా పోతుందని పలువురు చర్చించుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న అధికారులు కల్లప్పగించి చూస్తున్నారు కానీ. అడ్డుకునే ప్రయత్నం చేయలేదు సరి కాదా. పరోక్షంగా అక్రమార్కులకు కొమ్ముకొస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

## శ్రీ కోదండ రామాలయానికి విరాళం అందజేసిన ఎన్ఆర్ఐ

**దొడ్డ శ్రీదేవి సమ్మయ్య దంపతులు**

**విరాళం అందించిన దాతలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు**

**ముత్తారం నవంబర్ ,15 (ప్రజాజ్యోతి)**



మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నూతనంగా శ్రీ కోదండ రామాలయం అయ్యప్ప స్వామి గుడి నూతనంగా నిర్మిస్తున్న సందర్భంగా. అదే గ్రామానికి చెందిన దొడ్డ సమ్మయ్య శ్రీదేవి దంపతులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ సోదరుడు ఉద్యోగరీత్యా విదేశాలలో స్థిరపడి గా అడవి శ్రీరాంపూర్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయం అయ్యప్ప స్వామి దేవాలయ నికి ఒక లక్ష యాభై వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతు విరాళం ఇచ్చిన కుటుంబానికి ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వారసంతతో వాహనదారుల చింత

**నిరుపయోగంగా కూరగాయల షెడ్లు**

**వాహనదారులకు తప్పని తిప్పలు**





**గంగాధర ప్రతినిధి నవంబర్ 15(ప్రజా జ్యోతి):**

గంగాధర మండల కేంద్రంలోని బ్లాక్ ఏరియా ప్రాంతంలో ప్రతి శనివారం నిర్వహించే వారసంత వాహనదారులకు ఇబ్బందుగా మారింది. గంగాధర నుంచి బూరుగుపల్లి వెళ్ళే రహదారి కావడంతో లక్ష్మీదేవుపల్లి, నాగిరెడ్డిపూర్, బొమ్మకంటిపల్లి, బూరుగుపల్లి, గ్రామాలకు వెళ్ళే వాహనదారులకు ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ ప్రభుత్వ కార్యాలయాలకు సమస్యతో వచ్చే వారికి ఇబ్బందిగా మారిందిని పలువురు వాపోతున్నారు.

**నిరుపయోగంగా కూరగాయల విక్రయాల షెడ్లు.**

కూరగాయల విక్రయించడానికి షెడ్లు ఏర్పాటు చేసిన వ్యాపారులు రోడ్లపైనే వ్యాపారం చేసుకుంటున్నారు. దీంతో పలువురు షెడ్లు నిర్మించి ఉపయోగం ఏముందని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**వాహనదారులకు తప్పని తిప్పలు.**

సంత తో రోడ్డు పూర్తిగా కికిరిసిపోవడంతో, వాహనదారులకు తిప్పలు తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. సంతతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోందని వాహనదారులు వాపోతున్నారు.అధికారులు స్పందించి విక్రయదారులు షెడ్లలో వ్యాపారం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఖనిలో ఐక్యతా పరుగు

**గోదావరిఖని , నవంబర్ 15(ప్రజా జ్యోతి)**




గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ప్రోగ్రాం ఆఫీసర్లు శనివారం ఐక్యత పరుగు నిర్వహించారు.స్థానిక డిగ్రీ కళాశాల నుండి ఆర్.టీ సి బస్ స్టేషన్ వరకు ఈ ఐక్యతా పరుగు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్,యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ.సాంబశివ రావు మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐక్యతా దివస్ నిర్వహిస్తున్నామని,దీనిలో భాగంగా వాలంటీర్లు ఐక్యతా పరుగు చేపట్టినట్లు తెలిపారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సుహృద్భావ వాతావరణాన్ని సృష్టించాలన్నారు.ఐక్యమత్యమే మన బలమన్నారు. అనంతరం కార్పొరేషన్ టీ జంక్షన్ లోని అంబేద్కర్ కూడలిలో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలిగించకుండా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఎం నరేష్,డా. కిరణ్మయి,అధ్యాపకులు డా.సుబ్బారావు,డా.ఏ.సురేష్ అధ్యాపకేతర సిబ్బంది సతీష్,షకూర్ పాల్గొన్నారు.

# జమ్మికుంటలో కోర్టు భవనం పరిశీలన

## సీనియర్ సివిల్ జడ్జి పీ.వి. కిరణ్ కుమార్



**జమ్మికుంట, నవంబర్15 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు స్థాపన కోసం ప్రభుత్వ భవనాలను హుజూరాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పీ.వి. కిరణ్ కుమార్ శనివారం పరిశీలన చేశారు... జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మూడు మండలాలకు కలుపుకొని కోర్టు ఏర్పాటు కు జమ్మికుంట పట్టణంలో వివిధ ప్రభుత్వ భవనాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా .. పాత డిగ్రీ కాలేజీ భవనం, బాలికల వసతి గృహం, పాత మున్సిపాలిటీ భవనాలు వంటి అనేక ప్రదేశాలను పరిశీలించి, కోర్టు ఏర్పాటు గురించి స్థానికుల అభిప్రాయాలను సేకరించారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి పీ.వి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. "హైకోర్టు ఆదేశాల మేరకు మూడు మండలాలకు సేవలను అందించే విధంగా జమ్మికుంటలో కోర్టు ఏర్పాటు కోసం అవసరమైన భవనాల పరిశీలన చేశామన్నారు. సమగ్ర నివేదికను హైకోర్టుకు సమర్పిస్తాము. జమ్మికుంటలో కోర్టు ఏర్పాటుతో స్థానిక ప్రజలకు సత్వర న్యాయం చేరువవుతుంది," అన్నారు. ప్రజలకు త్వరిత న్యాయం అందించడంలో భాగంగా, జమ్మికుంట పట్టణంలో కోర్టు స్థాపనకు కృషి చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీ పీ.వి. కిరణ్ కుమార్ గారిని హుజూరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్ గారు శాలువాతో సత్కరించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, ప్రధాన సలహాదారుడు అందం వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పిట్టల రాజేష్, జమ్మికుంట సీనియర్ న్యాయవాదులు కనకం తిరుపతి, కడాల సాంబమూర్తి, శ్రీధర్ బాబు, సత్యం, మధు బాబు, అప్పాని రాజు, కళ్యాణ్, ముంజాల విజయ్, పద్మలత, జ్యోత్స్న, సుకన్య తదితర సీనియర్%-జూనియర్ న్యాయవాదులు, మండల తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, కోర్టు సిబ్బంది ఈ పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రాజేందర్‌ను పరామర్శించిన ప్రణవ్

**జమ్మికుంట, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట వెలుగు దినపత్రిక రిపోర్టర్ కొలగాని రాజేందర్ మాతృమూర్తి రాధమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి రాజేందర్ ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు. ఈ సందర్భంగా రాధమ్మ మృతికి గల కారణాలు తెలుసుకొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ సాయిని రవి దేశిని కోటి దొంత రమేష్ గంగారపు మహేష్ గడ్డం దీక్షిత్ పంజాల అజయ్



దేవునూరి వినయ్ సీనియర్ పాత్రికేయులు ఐజేయూ అధ్యక్షుడు నర్సిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# తనుగుల లో ట్రాలీ బోల్తా.. 25మంది కూలీలకు గాయాలు

## ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన స్థానికులు





**జమ్మికుంట, నవంబర్15 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో వ్యవసాయ కూలీలు ప్రయాణిస్తున్న ట్రాలీ వాహనం బోల్తాపడ్డ సంఘటనలో 20 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. వీణవంక మండలం ఎలుబాక గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు వావిలాల నాగారం గ్రామానికి పత్తి ఏరెందుకు 9:30గంటలకు వెళ్తుండగా తనుగుల పెట్రోల్ బాంక్ క్రాస్ వద్ద ఓవర్ స్పీడ్ వచ్చి కంట్రోల్ కాక ట్రాలీ బోల్తా పడగా 8మంది తీవ్రగాయాలు అయ్యాయి. కొందరికి కాళ్ళు, చేతులు విరగాయని స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తరలించారు.

**డ్రైవర్ ఓవర్ స్పీడే ట్రాలీ బోల్తా కు కారణం :**

వ్యవసాయ కూలీలు ప్రయాణిస్తున్న ట్రాలీ జమ్మికుంట మండలం తనుగుల పెట్రోల్ బంక్ క్రాస్ వద్ద బోల్తా పడింది. ప్రమాదంలో గాయపడిన చిన్నారి మాట్లాడుతూ.. ట్రాలీ డ్రైవర్ ఓవర్ స్పీడ్ తో వెళ్తూ తనుగుల ఊరు చివరన పెద్ద మలుపు గమనించకపోవడం తో పెట్రోల్ వద్ద ట్రాలీ బోల్తాపడినట్లు తెలిపింది. వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన 25 మంది కూలీలు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని వెల్లడించింది. గాయపడిన వారిలో మైనర్ బాలికలు కూడా ఉన్నారు..



# రాజన్న సన్నిధిలో వైభవంగా సామూహిక కార్తీక దీపోత్సవం

**భక్తిశ్రద్ధలతో దీపారాధన**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**వేములవాడ, నవంబర్ 15, (ప్రజాజ్యోతి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివారం భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సుహాసినీలు భక్తిశ్రద్ధలతో దీపారాధన చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయినం, పసుపు కుంకుమ, అక్షింతలు, గాజులు స్వామివారి ఫోటోను అందజేశారు. ఈ సందర్భంగా ఈవో ఎల్ రమాదేవి మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ వరకు సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజేష్, సీనియర్ అసిస్టెంట్ టి రాజేశ్వర్, జూనియర్ అసిస్టెంట్లు కూరగాయల శ్రీనివాస్, నరాల రాజు ఆలయ అర్చకులు, వేద పండితులు ఉన్నారు.

# రూ. 20 లక్షల విలువైన దొంగిలించిన సొత్తు స్వాధీనం



**చొప్పదండి, నవంబర్ 15(ప్రజా జ్యోతి):** జిల్లాలో గత కొన్ని నెలలుగా జరి గిన దొంగ తనాల కేసులను పోలీ సులు విజయవంతంగా ఛేదించారు. 12 కాపర్, కరెంట్ మోటార్ వైర్ దొంగతనాలు, 3 పశువులు, పందులు, గొర్రెలు-మేకల దొంగతనాల కేసుల (మొత్తం 15 కేసులు) మిస్టరీని ఛేదించి, ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. చొప్పదండిలోని గుమ్లాపూర్ క్రాసింగ్ వద్ద శనివారం పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలలో అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక బోలెరో క్యాంపర్, ఒక అశోక లేల్యాండ్ వాహనాలను ఆపి తనిఖీ చేయగా, ఈ దొంగతనాలలో పాల్గొన్న నిందితులు పట్టుబడ్డారు. పట్టుబడ్డ వారిలో మనుపాటి శేఖర్, మనుపాటి సంజీవ్, ఉండాటి మహేశ్,బోదాసు కుమార్, సాగర్ల రంజిత్,బొడిగే సంపత్ (రిసీవర్)లు ఉన్నారు. ఒక బోలెరో వాహనం, ఒక అశోక లేల్యాండ్ వాహనం, ఒక మోటార్ సైకిల్, 3 క్వింటాళ్ల కాపర్ వైరు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 20,00,000 ఉంటుందని పేర్కొన్నారు.

# మార్కెట్ యార్డుకు పత్తిని తీసుకురావద్దు

**చొప్పదండి, నవంబర్ 15(ప్రజా జ్యోతి):** రైతులు తమ పత్తిని చొప్పదండి మార్కెట్ యార్డ్ కు తీసుకురావద్దని, కపాస్ కిసాన్ మొబైల్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకోవద్దని వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి రాజేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్న రైతులు కూడా మార్కెట్ యార్డుకు గాని ,జిన్నింగ్ మిల్లులకు కానీ పత్తిని తీసుకురావద్దని కోరారు. భారత పత్తి సంస్థ విధానాల పేరిట జిన్నింగ్ మిల్లులను, స్లాట్ బుకింగ్ పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నందున, ఈ నెల17 నుండి రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ కొనుగోలు నిలిపివేస్తున్నట్లు తెలిపారని పేర్కొన్నారు

## బిజెపిరాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఎర్ర వెల్లి రఘునాథ్ రావుకు సన్మానం

బిజెపి మండల అధ్యక్షుడు. చిలువేరి సంపత్ కుమార్



**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్. 15 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్. మండల కేంద్రంలో. బి.జె.పి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రవెల్లి రఘు నాత రావు. రావడం పట్ల హర్షం. వ్యక్తం .చేస్తూ. ఆయనను శనివారం రోజున. శాలువాలతో. ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు. యు .కుమార్. మండల ఉపాధ్యక్షుడు. పిల్లలమర్రి .రాములు. బీ.జే.వై.ఎం. మండలాధ్యక్షుడు పూరేళ్ళ. దిలీప్ కుమార్. బిజెపి నాయకుడు. దాసరి కృష్ణ. తది.తరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు జన్మదిన వేడుకలు

**కరీంనగర్ టౌన్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)**



కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి,వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ నాయకుడిగా పలు శాఖలకు మంత్రిగా కొనసాగుతూ నిరంతరం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశరన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,లాయక్,దండి రవీందర్,అబ్దుల్ రహమాన్,షబానా మహమ్మద్,అస్థాపురం రమేష్,నాగుల సతీష్,మిరాజ్,మాసుంఖాన్ ,ఆంజనేయులు,భారీ,బషీర్,ఖలీల్,నదీమ్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలిని సన్మానించిన శ్రీ ప్రగతి యాజమాన్యం

**రామడుగు,నవంబర్15(ప్రజా జ్యోతి)**



రామడుగు మండలం గోపాల్రావుపేటలోని శ్రీ ప్రగతి పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలీగా పనిచేస్తున్న జానకి దేవి ఇంగ్లీష్ విభాగంలో 2019-20 బ్యాచ్ లో శాతవాహన యూనివర్సిటీ నుండీ మాస్టర్ డిగ్రీ లో ఇటీవల గోల్డ్ మెడల్ సాధించింది.ఇట్టి గోల్డ్ మెడల్ ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా శనివారం శ్రీ ప్రగతి పాఠశాల యాజమాన్యం గోల్డ్ మేడం సాధించిన జానకి దేవిని శాలువాతో సన్మానం చేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ,ప్రిన్సిపాల్ మునీందర్ రెడ్డి,డైరెక్టర్స్ శ్రీనివాస్ రెడ్డి,భూమయ్య,గోవర్ధన్ రెడ్డి, తిరుపతి గౌడ్,రాజు ఇంచార్జెస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసులమని నమ్మించి ఇంట్లో చోరీ

**ఇంటి బంధువే దొంగతనానికి మాస్టర్ ప్లాన్ 96 గంటల్లో నిందితులకు పట్టుకున్న పోలీసులు**

**-అ నిందితులను పట్టుకున్న పోలీసులు సిబ్బందిని అభినందించిన - పెద్దపెల్లి డీసీపీ కరుణాకర్**



**సుల్తానాబాద్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి)**
పోలీసుల వేషంలో ఇంట్లో చోరీ చేసిన నిందితులను సుల్తానాబాద్ పోలీసులు నాలుగు రోజుల్లోనే చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారు. సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామానికి చెందిన సంకరి లక్ష్మి ఫిర్యాదు మేరకు ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో పోలీసులు వేగంగా విచారణ జరిపి కేవలం 96 గంటల్లోనే నిందితులను అరెస్ట్ చేసినట్లు డీసీపీ కరుణాకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ నాగుల కుమారస్వామి అనే నిందితుడు గత 18 సంవత్సరాల క్రితం చాలా దొంగతనాలు చేసి జైలుకు పోయి వచ్చినాడు అతను చర్లపల్లి జైల్లో ఉన్నప్పుడు అతనికి తిప్పారపు రవీందర్ పోవరి శ్యామ్ రావు అను వారు పరిచయం అయినారు, అట్టి పరిచయం తో జైలు నుండి వచ్చిన తర్వాత అప్పుడప్పుడు కలుసుకునే వారు. అలా కలుసుకునే సమయం లో కుమారస్వామి కి పురుషోత్తం నాగరాజు అను అతడు మిగిలిన వాళ్ళ ద్వారా పరిచయమైనాడు. అదేవిధంగా గత నెల రోజుల క్రితం వారందరూ సుల్తానాబాద్ లో కలిసి మద్యం తాగేటప్పుడు నాగరాజుకు అతని ముగ్గురు బిడ్డల పెళ్లిళ్లు చేసి అప్పులు బాగా అయినాయని చెప్పినాడు. అదేవిధంగా రవీందర్, శ్యామ్ రావు లు వాళ్లకి కూడా అప్పులు అయినాయని, వాళ్ళు చేసే పని ద్వారా అప్పులు తీరడం లేదని చెప్పినారు. అప్పుడు కుమారస్వామి తాను గతంలో నక్సలైట్ అని డబ్బులు వసూలు చేసిన పరిజ్ఞానం ఉంది అని వారితో చెప్పి ఎవరి ఇంట్లో కైనా వెల్లి వారిని మేం పోలిసులము దొంగ సొమ్ము రికవరీ గురించి వచ్చాము అని బెదిరించి వారి నుండి వీలైనంత బంగారము లేదా డబ్బులు దోచుకుందామని అనుకుంటున్నా సమయం లో నాగరాజు అతనికి గర్రెపల్లి గ్రామం లో బంధువైన రమేష్ కి ఆరు నెలల క్రితం వివాహమైందని అతని వద్ద కచ్చితంగా బంగారము ఉంటుంది వారి ఇల్లు గ్రామ శివారులో ఉంటుంది అని చేప్పినాడు, అప్పుడు అదే అనువైన ఇల్లు అని వాళ్ళు అందరు అనుకున్నారు. అట్టి ప్లాన్ లో బాగంగా కుమారస్వామి మీషో ఆన్లైన్ ఆప్ లో బేడీలు కొనుగోలు చేసి పోలీసులు అని నమ్మించడానికి కావాల్సిన దుస్తుల గురించి కరీంనగర్ లో ఒక షాప్ కి వెళ్ళి అక్కడ కాకి కలర్ లో ఉండే స్వెట్టర్స్, పోలీసు లోగో ఆఫీసర్స్ పెట్టుకుని స్టార్లను కొనుగోలు చేసి తీసుకావచ్చినాడు. తేదీ 09-11-2025 రోజున సాయంత్రం సమయంలో నాగరాజు కుమారస్వామి కి ఫోన్ చేసి రమేష్ భార్య తన తన తల్లి గారి ఇంట్లో శాస్త్రి నగర్ లో ఉంది రమేష్ ఇంట్లో వాళ్ళ అమ్మ నానమ్మ మాత్రమే ఉంటారు కాబట్టి ఇది అనువైన సమయం అని తెలుపగ, కుమారస్వామి, రవీందర్, శ్యామ్ రావ్ ముగ్గురు తేదీ 10-11-2025 తెల్లవారు జామున జైలో వ్యాగన్ఆర్, కారు లో రాత్రి రెండు గంట సమయంలో సుల్తానాబాద్ శివారులో నాగరాజు ను కలుసుకున్నారు. తర్వాత రమేష్ ఇంటి వద్ద రెక్కీ చేసి వారి యొక్క రెండు కార్లలో ఉదయం 4.15 గంటల సమయంలో గర్రపల్లికి పోయి రమేష్ ఇంటి ముందుకు పోయినారు. అక్కడికి పోయినక రమేష్ అని పిలుచుకుంటూ అతని ఇంటి డోర్ కొట్టగా లోపల నుండి రమేశ్ వాళ్ళ అమ్మ మీరు ఎవరు అని అడగగా వాళ్ళు కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ లము, రమేష్ తన ఓనరు ఇచ్చిన దొంగ నోట్లు ఇంట్లో దాచినాడని సమాచారం ఉందని అందుకే వచ్చినామన తెలుపగా ఆమె ఇంటి డోర్ తీసింది. ఇంట్లోకి వెళ్ళిన తర్వాత రమేశ్ ని నిద్ర నుండి లేపి అతని రెండు చేతులకు బేడీలు వేసి వారి చేత బీరువా తాళం ఓపెన్ చేపించి దాని లో ఉన్న బంగారం కలిగిన బ్యాగ్ తీయ్యగా, బాదితులు ఇట్టి బ్యాగ్ ఎందుకు తీస్తున్నారు అందులో బంగారం, పైసలు ఉన్నాయి అడిగితే అట్టి బంగారం గురించి గాని బ్యాగ్ గురించి గాని అడిగిన అడ్డుపడిన వారిని చంపుతామని బెదిరించి అట్టి బ్యాగును లాక్కొని పోతూ రమేష్ కి వేసిన బేడీలను తీసుకుపోతూ, వారికి అనుమానం రాకుండా ప్రతి బ్యాగు కావాలంటే పొద్దున కరీంనగర్ వన్ టౌన్ కి వచ్చి తీసుకోండి అని అక్కడ నుండి వారు వచ్చిన కారు లో పారిపోయినారు. వారి గురించి సుల్తానాబాద్ పోలీసు వారు బృందాలు గా విడిపోయి వెతుకుతుండగా , ఈ రోజు అట్టి నలుగురు వ్యక్తులు జైలో కారు లో దొంగలించిన బంగారాన్ని అమ్ముకోదానికి కరీంనగర్ కి వెళ్తుండగా సుల్తానాబాద్ పోలిసు వారు వారిని కాట్నపల్లి గ్రామ శివారులో మధ్యాహ్న03:00 గంటలకి పట్టుకుని వారి నుంచి దోపిడీ చేయబడినా బంగారం ఉపయోగించిన వస్తువులు, వాహనాలు స్వాదిన చేసుకున్నట్లు డిసిపి కరుణాకర్ వివరాలు వెల్లడించారు.

**నిందితుల వివరాలు**

1. నాగుల కుమారస్వామి ౹ రేగడి మద్దికుంట, సుల్తానాబాద్ మండలం 2. తిప్పరి రవీందర్ ౹ ఆరేపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలం 3. పురుషోత్తం నాగరాజు ౹ శాస్త్రి నగర్, సుల్తానాబాద్ మున్సిపాలిటీ4. పోవారి శ్యామ్‌రావు ౹ ఆరేపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలం స్వాధీనం చేసుకున్న వస్తువులు115 గ్రాముల బంగారం 472 గ్రాముల వెండి?10,000 నగదు జైలో వ్యాగన్ఆర్ కారు టీవీఎస్ ఎక్సెల్ బైక్ఈ మొత్తం నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసి సీజ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.ఎస్సైలు శ్రావణ్ కుమార్, సిహెచ్ సనత్ రెడ్డి, వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు నిరంతరం గాలింపు చేపట్టి నాలుగు రోజులపాటు నిందితులను వెంబడించి చివరకు అరెస్టు చేశారు. నిందితులను పట్టుకున్న ధైర్యవంతమైన పోలీసు సిబ్బందిని డీసీపీ కరుణాకర్ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గజ్జి కృష్ణ, సిఐ సుబ్బారెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మంత్రి అజారుద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన యూనైటెడ్ టీం

**కరీంనగర్ టౌన్,నవంబర్ 15(ప్రజాజ్యోతి)**
: యునైటెడ్ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫర్ మైనారిటీస్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ,పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ ని శనివారం హైదరాబాద్ ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యునైటెడ్ టీమ్ బృందం తరఫున పుష్పగుచ్ఛం అందజేసి ఆయనకు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా యునైటెడ్ టీమ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ అజారుద్దీన్ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని ప్రశంసించారు. మంత్రి పదవి చేపట్టడం



ఆయన సేవాభావానికి గుర్తుగా భావిస్తున్నామని తెలిపారు,అలాగే మైనారిటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి అజారుద్దీన్ కి వివరంగా తెలియజేశారు. దీనిపై మంత్రి అజారుద్దీన్ స్పందించి త్వరలోనే మైనార్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే తీరుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ టీమ్ క్రియాశీల సభ్యులు డాక్టర్ మొహమ్మద్ అఖిల్ అహ్మద్, మొహమ్మద్ హాజీ, ఇబ్రాహీం ఖాన్, షఫీక్ పాషా,పాషా టైలర్, డిజిటల్ రికార్డ్స్ సీఈఓ మొహమ్మద్ ఖలీల్ అహ్మద్ లు పాల్గొన్నారు.

# కరీంనగర్ మహిళా భరోసా కేంద్రం సేవలు అభినందనీయం

## కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైం,నవంబర్ 15,ప్రజాజ్యోతి:**
మహిళల భద్రత,సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కరీంనగర్ మహిళా భరోసా కేంద్రం సేవలు అభినందనీయమని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం అన్నారు,శనివారం నగరంలోని భరోసా కేంద్రాన్ని సందర్శించి,కేంద్రం పనితీరును పోలీసు కమీషనర్ సమీక్షించారు.భరోసా కేంద్రం ఏర్పాటు మొదలు ఇప్పటివరకు బాధితులకు అందించిన సేవలు, వాటి సత్ఫలితాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

**కేంద్రం ఏర్పాటు,లక్ష్యం**
గత సంవత్సరం డిసెంబర్ 22న అప్పటి డీజీపీ డా. జితేందర్ ప్రారంభించిన ఈ కేంద్రం, మహిళలు చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు లేదా చిత్రహింసలకు గురైన సందర్భాలలో బాధితులకు ఒకేచోట న్యాయ సహాయం, వైద్యం, సైకోథెరపీ అందించే లక్ష్యంతో పనిచేస్తోందని. భరోసా కేంద్రం తక్షణమే స్పందించి సేవలు అందిస్తూ బాధితులకు అండగా నిలుస్తోందని సీపీ తెలిపారు.

**కేసులు నమోదు వివరాలు**
సభరోసా కేంద్రం ద్వారా ఇప్పటివరకు కేసులు నమోదు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:?పోక్సో కేసులు నమోదు.45,?రేప్ కేసులు నమోదు 15,?ఇతర కేసులు నమోదు 03,?భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ 180 ప్రకారం స్టేట్ మెంట్ రికార్డు చేసినవి 59,?భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్ 183 ప్రకారం స్టేట్ మెంట్ రికార్డు చేసినవి 54,?వైద్య సహాయం అందించినవి 43,?అవగాహనా కార్యక్రమాలు పాఠశాలలు,కళాశాలలు,గ్రామాల్లో 44,శిక్షణ ఇప్పించడం ఆసక్తి కలిగిన రంగాల్లో 03,బాధితులకు డెలివరీ చేపించినవి 02,?గర్భస్రావం చేపించినవి 06,?సేవల అనంతరం ఇంటి వద్ద బాగోగులు తెలుసుకునేందుకు సందర్శనలు 39 కేసులు నమోదయ్యాయి,? నష్టపరిహారంనష్టపరిహారం కోసం 39 మంది బాధితుల తరపున దరఖాస్తులు సమర్పించగా, ఇప్పటివరకు 11 మంది బాధితులకు గాను మూడు లక్షల యాభై వేల రూపాయలు అందజేయడం జరిగిందని సీపీ తెలిపారు.?ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత,ఎస్సై మనీషా తో పాటు భరోసా కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు పట్టాల్లివ్వాలి

## గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు తాటిపాముల శ్రీనివాస్

**కోనరావుపేట: నవంబర్.15(ప్రజా జ్యోతి)**
పోడు భూముల సమస్యను ప్రభుత్వం పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు తాటిపాముల శ్రీనివాస్ కోరారు. శనివారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో పోడు రైతులు, గ్రామస్థులతో పలు సమస్యలపై చర్చ గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేద రైతులు ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న పోడు భూములకు అర్హులైన రైతులను గుర్తించి ప్రభుత్వం పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం పట్టాలిస్తానని నామ మాత్రపు సర్వేలు చేయించిందన్నారు. పోడు రైతుల సమస్యలు పరిష్కరించి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారులు పోడు రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జింక సుధాకర్, రాజయ్య, కుమ్మరి దిలీప్, అక్కనపల్లి శంకరయ్య, దేవమ్మ, భీమయ్య,శంకర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బేకరీ యజమానికి ఆర్థిక సహాయం అందజేత

## అండగా నిలిచిన యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్



**జమ్మికుంట, నవంబర్15 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మున్సి పాలిటీ పరిధిలోని కొత్తపల్లి లోని చెర్రి బేకరీ శుక్రవారం రాత్రి11 గంటలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లో పూర్తిగా దగ్ధమైనది. విషయం తెలుసుకున్న యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ శనివారం చెర్రీ బేకరి ని సందర్శించి యాజమాని హనుమండ్ల చంద్రమౌళి పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.. ప్రమాదం జరిగిన తీరు ని అడిగి తెలుసుకున్నారు. సుమారు 6లక్షల నష్టం వాటిలిందని తెలుసుకొని జీవనాధారం కోల్పోయిన వారికి 5000 నగదు అందజేసి వారికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బేకరీ యజమాని మహేష్ కి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శ

**వేములవాడ, నవంబర్ 15, (ప్రజాజ్యోతి):**



వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండల కేంద్రంలో ఇటీవల కాసోజి కిష్టయ్య, గొల్లెం జాన్, బోదాసు నర్సయ్య, మగ్రిపల్లి సతీష్, గంధం శంకర్, మెకానిక్ నర్సయ్యలు మరణించగా, బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తరగతులు ప్రారంభం

**జమ్మికుంట, నవంబర్15( ప్రజాజ్యోతి ):**




జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ తరగతులు నవంబర్16నుండి ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ... 1,3,5 సెమిస్టర్ తరగతులు, కౌన్సెలింగ్ తరగతులు నిర్వహించబడునని అన్నారు.. విద్యార్థులు తప్పనిసరిగా క్లాసులకు హాజరు కాగలరని పేర్కొన్నారు.

# ఎస్సై శ్రవణ్ కుమార్ ను అభినందించిన రివార్డును అందజేసిన పెద్దపెల్లి డీసీపీ కరుణాకర్

**సుల్తానాబాద్, నవంబర్.10 : (ప్రజా జ్యోతి)**



సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో ఈనెల 10న చోటుచేసుకున్న దొంగతనం కేసును సుల్తానాబాద్ పోలీసులు వేగంగా ఛేదించారు. ఘటన అనంతరం దర్యాప్తును వేగం పెంచి నిందితులను పట్టుకునేందుకు ఎస్సై శ్రావణ్కుమార్ కీలక ఆధారాలను సేకరించడం, సీసీ ఫుటేజీలను విశ్లేషించడం ద్వారా నిందితుల జాడను కనుగొన్నారు. కేవలం నాలుగు రోజుల్లోనే వారిని అదుపులోకి తీసుకోవడంలో పోలీసులు విజయవంతమయ్యారు.దర్యాప్తులో నైపుణ్యాన్ని ప్రదర్శించిన ఎస్సై శ్రావణ్తో పాటు సిబ్బందిని అభినందించి రివార్డును అందజేసిన పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ ఏసీపీ గజ్జి కృష్ణ సీఐ సుబ్బారెడ్డి

# ట్రాలీ బోల్తా గాయపడ్డవారిని పరామర్శించిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట,నవంబర్15 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం తనుగుల క్రాస్ వద్ద ఎల్బాక గ్రామానికి చెందిన ఆటో ట్రాలీ బోల్తా పడిన ఘటనలో గాయపడ్డవారిని జమ్మికుంట పట్టణంలోని వరుణ్ సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించారు...అనంతరం ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు..మెరుగైన వైద్యం అందజేయాలని డాక్టర్లను కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుకు భయపడి యువకుని ఆత్మహత్య

**చొప్పదండి, నవంబర్ 15(ప్రజా జ్యోతి):**
డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడి ఫైన్ డబ్బులు ఎలా చెల్లించాలి అన్న మనోవేదన తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న యువకుని ఉదంతం శనివారం చొప్పదండిలో జరిగింది. ఎస్సై నరేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బీసీ కాలనీకి చెందిన సూర విజయ్ ( 28) ఈనెల 1న డ్రంక్ అండ్ డ్రైవ్ లో స్థానిక పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ కేసులో విజయ్ కోర్టులో శనివారం హాజరు కాగా మెజిస్ట్రేట్ లేకపోవడంతో ఇంటికి తిరిగి వచ్చాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఫైన్ ఎలా చెల్లించాలని మనోవేదనతో తన కుమారుడు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి నాగమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొంది. మృతునికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కోరుట్లలో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్ ప్రయాణికులకి నరకయాతన



**కోరుట్ల నవంబర్ 15 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో కొన్ని నెలలుగా పనిచేయని ట్రాఫిక్ సిగ్నళ్ల వల్ల ప్రయాణికులు, విద్యార్థులు, కాలినడకన వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా ఈ పరిస్థితిని వరుసగా ఫిర్యాదులు చేసినా మున్సిపల్ కమిషనర్ మాత్రం పట్టించుకోకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. రక్తికట్టే రద్దీ, మధ్య రోడ్డులోనే నిలిచిపోయే వాహనాలు,పిల్లలు ముసలివాళ్లు ప్రాణాలు పణంగా పెట్టి దారి దాటాల్సిన పరిస్థితి ఏర్పడినా, మున్సిపాలిటీ కనీస స్పందన ఇవ్వకపోవడం స్థానికులను తీవ్రంగా మండిపడేలా చేస్తోంది.

**- నామమాత్రపు ఏర్పాట్లు నిజానికి విఫలం**

కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నళ్లు రోజంతా పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిగ్నల్ లేకపోవడంతో వాహనాలు ఎవరికి పడితే వారికి ముందుకు దూసుకెళ్తుండటంతో రోడ్లపై గందరగోళం నెలకొంటోంది.ప్రత్యేకంగా కాలినడకన వెళ్లేవారు పిల్లలు, మహిళలు, పెద్దవారు రద్దీ మధ్య ప్రాణాలు పణంగా పెట్టి దారి దాటాల్సి వస్తోంది. సిగ్నల్ పనిచేయకపోవడంతో తరుచూ చిన్నపాటి ప్రమాదాలు, బైక్ స్లిప్పులు, వాహనాల ఢీకొనివేళ్ళ జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సమస్యను పలుమార్లు తెలియజేసినా మున్సిపాలిటీ నుంచి మాత్రం స్పందన లేకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది.

**- ట్రాఫిక్ సిగ్నల్ లను పనిచేసేలా మరమ్మత్తులు చేపడతాం**

"ట్రాఫిక్ సిగ్నళ్ల సమస్యపై ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను తీవ్రంగా పరిగణించాం. సిగ్నల్ పనిచేయకపోవడానికి కారణాలు గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశించాం.ప్రజలకు సురక్షితమైన ప్రయాణ వాతావరణం కల్పించడం మున్సిపాలిటీ బాధ్యత దీనిపై తక్షణ చర్యలు తీసుకుంటాం."

**- మున్సిపల్ కమిషనర్ రవీందర్**

**కోరుట్లలో ట్రాఫిక్ సిగ్నల్ స్తంభనం ప్రజలు ప్రమాదంలో!**

పట్టణం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నా, ట్రాఫిక్ నియంత్రణ పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సిగ్నల్స్ పనిచేయకపోవడంతో ప్రమాదాల ముప్పు పెరిగిపోగా, రద్దీ సమయంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పునరుద్ధరించి ప్రజల భద్రతను కాపాడాలని కోరుట్ల పట్టణంలో పలువురు ప్రభుత్వాన్నికి మరియు సంబంధిత అధికారులను కోరుతున్నారు.
ఎండి. ఇర్ఫాన్ ముస్తఫా, సామాజిక కార్యకర్త కోరుట్ల

# జీరో టిల్లేజ్ తో మొక్కజొన్న సాగు మేలు

## బిఏవో యోగిత

**కథలాపూర్, నవంబర్ 12(ప్రజాజ్యోతి):**

జీరో టిల్లేజ్తో మొక్కజొన్న సాగు చేపట్టడం వల్ల అధిక లాభాలు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి యోగిత సూచిస్తున్నారు. శనివారం తకళ్ళపెల్లి గ్రామంలో జీరో టిల్లేజ్ పద్ధతిలో సాగు చేసిన మొక్కజొన్న పంటలను క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్న సాగు వల్ల నేలను తయారు చేయడం, భూమిని దున్నుకోవడం వంటి సమస్యలు ఉండవని సమయం వృథా కాదన్నారు. ఈ పద్ధతిలో కొయ్యకాలు మొలకెత్తకుండా ఎకరానికి పారక్వాట్ మందును 200 లీ.నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. కలుపు నివారణకు విత్తిన రెండు రోజుల లోపు అట్రాజిన్ 50% 1కేజీ మందును ఎకరాకు 200లీ.నీటిలో పిచికారి చేయాలని, 20-25 రోజులకు వెడల్పాటి కలుపు మొక్కలు నివారణకు 500 గ్రా. 2, 4-డి సోడియం సాల్ట్ 200 లీ. నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. కత్తెర పురుగు ఉధృతి గుర్తించినట్లయితే



నివారణకు ఇమామెట్టిన్ బెంజోయేట్ 80 గ్రా,( లేదా )స్పైనోసాడ్ 60మీ.లీ ఎకరాకు 200 లీ. నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో మౌనిక, రైతులు మల్లారెడ్డి, దమ్మ సంజీవరెడ్డి, దమ్మ మల్లయ్య, బల్గం తిరుపతి, మేడిపల్లి సుజాత, బల్గం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి శిఖరం భగవాన్ బిర్సా ముండా



**జగిత్యాల ప్రతినిధి,నవంబర్15,ప్రజాజ్యోతి**

జిల్లా కలెక్టరేట్ లో బిర్సా ముండా 150 జయంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ )బి.ఎస్ లత ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు 25 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు బిర్సా ముండా అని,బ్రిటిష్ పాలకులు, స్థానిక భూస్వాములు గిరిజనుల భూములు ఆక్రమించి అనేక దురాగతాలకు పాల్పడుతున్న రోజుల్లో- భగవాన్ బిర్సా నాటి సామాజిక ఆర్థిక అన్యాయాన్ని ఎదిరించి నిలిచారని పేర్కొన్నారు. ధర్తీ ఆబా'(భూమికి తండ్రి)గా ప్రసిద్ధుడైన భగవాన్ బిర్సా 1890 దశకం చివరిలో 'ఉల్గలన్' పేరిట బ్రిటిష్ అరాచక శక్తులపై జరిగిన ఒక గొప్ప తిరుగుబాటుకు నాయకత్వం వహించారని స్మరించారు. భగవాన్ బిర్సా అడవిబిడ్డలు తమ భూమిని తామే సాగుచేసుకునే హక్కు కోసం, గిరిజన జాతుల ఆచారాలు, సాంఘిక విలువల గౌరవం తీసుకురావడం కోసం పోరాడినందుకు కేంద్ర ప్రభుత్వం అయన స్మారకంగా 2021 నవంబర్ 15 తారీఖు ను 'జన జాతీయ గౌరవ దివస్' భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి బేకరీలో భారీ అగ్నిప్రమాదం

## సుమారు 10లక్షల ఆస్తి దగ్ధం



**జమ్మికుంట, నవంబర్15 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో మడిపల్లి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించే 'చెర్రీ బేకరీ' లో శుక్రవారం రాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఐదేళ్లుగా హనుమండ్ల చంద్రమౌళి బేకరీ నిర్వహిస్తున్నారు. ప్రతి రోజులాగే శుక్రవారం రాత్రి బేకరీ మూసి ఇంటికి వెళ్లారు. రాత్రి 11గంటలకు స్థానికులు బేకరీ లో మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక అధికారులు త్వరితగతిన స్పందించి, మంటలను అదుపులోకి తీసుకురావడంతో బేకరీ చుట్టూ ఉన్న నివాస గృహాలకు పెను ప్రమాదం తప్పింది. అయితే, ఈ ప్రమాదంలో బేకరీలోని సామగ్రి, ఇతర వస్తువులు కాలిపోయి సుమారు10 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగినట్లుగా ప్రాథమికంగా అంచనా వేశారు.

# రైతులకు సమస్యలు లేకుండా కొనుగోల్లు వేగవంతం చేయాలి

## - కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లల జలపతి రెడ్డి


**మల్లాపూర్ నవంబర్ 15,ప్రజాజ్యోతి:**



రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా కొనుగోల్లు వేగవంతం చేయాలని జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి అన్నారు.శనివారం మల్లాపూర్ మండలకేంద్రంలోని మార్కెట్ యాడ్ లో ఏర్పాటుచేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.కేంద్రంలో ఇప్పటికే 800 క్వింటాళ్ల మక్క జోకినట్లు నిర్వాహకులు వివరించారు. అయితే లారీలు అందుబాటులో లేక కొనుగోలు నిలిచిపోయినట్లు రైతులు జలపతి రెడ్డికి తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రవాణా వాహనాలు తక్షణమే పంపించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మరిపెల్లి మల్లయ్య, బండారి రమేష్, సిరిపురం రవీందర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సోమయ్య,పెరుమాండ్ల రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**జగిత్యాల అర్బన్ , నవంబర్15,ప్రజాజ్యోతి**




జగిత్యాల లోని అర్బన్ గ్రామ ంల్లో2025 నవంబర్16 ఆదివారం రోజున ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు 11 కేవీ సోమనపల్లి ఫీడర్ లో 11 కెవి లైనుకి దగ్గర ఉన్న చెట్టుకొమ్మలు తొలగించడం ఉన్నందువలన హబ్సిపూర్, సంగంపల్లి, సోమనపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు అనిబి.సుందర్ ఏ ఏ ఈ పొలాస వారు తెలిపారు కావున విద్యుత్ వినియోగదారుల మాతో సహకరించ గలరు అని కోరారు

# బాల్య వివాహాల పై అవగాహనా సదస్సు



**జగిత్యాలరూరల్, నవంబర్15, ప్రజాజ్యోతి**

జగిత్యాల రూరల్ మండలం లోని గ్రామాల్లో జిల్లా మహిళా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,మహిళాసాధికారికత, సఖి వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుమహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో (జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం, సఖి వన్ స్టాప్ సెంటర్ విభాగల నుండి ఉద్యోగులు)మండల కేంద్రంలోని జగిత్యాల రూరల్ (అన్ని గ్రామ పంచాయతీలు మరియు పాఠశాలల్లో) బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు., పలుపాఠశాలల్లోని విద్యార్థులకి అవగాహన కార్యక్రమం కల్పించి వారికి వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలిచిన వారికి బహుమతులు అందజేశారు, చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీనపడతారన్నారు., బాల్య వివాహాల వల్ల శారీరకంగా జరిగే అనర్థాల పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించి గ్రామాలలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 14567, 1930, పోక్సో చట్టం గురించి వివరించారు. బాలల పరిరక్షణ కమిటీ పునర్ధరించలేచారు., చిన్న వయసులో ఎవరికి వివాహం చేయకూడదని చేస్తే వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షిస్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, సూపర్వైజర్ , మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, పాఠశాలల్లోని టీచర్లు అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పారామెడికల్ సిబ్బంది, గ్రామ పెద్దలు,మత పెద్దలు, పాఠశాలలోని తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థి విద్యార్థినులు మహిళా సంఘం నాయకులు, కిశోర బాలికలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### - రైతు ఇబ్బందులు లేకుండా చూడాలి: ఎమ్మెల్యే సంజయ్

**మల్లాపూర్ నవంబర్ 15,ప్రజాజ్యోతి:**

కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత-నర్సయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు ప్రక్రియ జరగాలని, ఆలస్యం లేకుండా తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.తూకం జరిగిన వెంటనే ధాన్యన్ని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, రైతులు వేచి ఉండే పరిస్థితులు రాకుండా చూడాలని సూచించారు. తేమ శాతం, ధరలు, చెల్లింపుల్లో పారదర్శకత తప్పనిసరి అని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం కావడంతో అన్ని కేంద్రాల్లో



వేగంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గుగ్గిళ్ల రమేష్ గౌడ్, ఏపీఎం శంకర్,సిసి లక్ష్మీరాజాం, మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గౌరీ నాగేష్, కమల రమేష్,బైరి రాకేష్, మేకల సతీష్,గంగాధర్, జితేందర్, చిట్యాల నర్సయ్య, బిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల ప్రతినిధి,నవంబర్15,ప్రజాజ్యోతి..**

జగిత్యాల జిల్లా లోనిపెగడపల్లి మండల కేంద్రంలో, కొండయ్యపల్లి గ్రామంలో, గొల్లపల్లి మండల కేంద్రంలో ,రాపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్య బస్తాల బరువును స్వయంగా తనిఖీ చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోలు జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించే చర్యలుతీసుకోవాలని, వాహనాల రవాణా ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు , మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలోఅవసరమైన సిబ్బంది, తూకం పరికరాలు, ట్రైంలైన్స్ ఖచ్చితంగా పాటించాలని సూచించారు.వీరి వెంట జితేందర్ రెడ్డి, డి సి వో మనోజ్ కుమార్, మండల తహసీల్దార్లు, వ్యవసాయాధికారులు ,ఇతర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### - ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలను ఆన్లైన్ చేయాలి

### - కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ బిఎస్ లత



**మల్యాల, నవంబర్ 15, ప్రజాజ్యోతి:**

మల్యాల మండలంలోని కొండగట్టు ముత్యంపేట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం అదనపు (రెవెన్యూ) కలెక్టర్ బిఎస్ లతా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో ఆమె మాట్లాడి వరి ధాన్యం కొనుగోలు పై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు వసతులు కల్పిస్తూ రైసు మిల్లర్ల వద్ద జాప్యం లేకుండా రవాణా సౌకర్యాలకు లారీలు కేటాయిస్తూ హమాలీ సమస్య లేకుండా చూడాలని ఎప్పటికప్పుడు కొనుగోలు వివరాలను ఆన్లైన్ చేయాలని, తొందరలోనే రైతులకు డబ్బులు పడేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ బిఎస్ లతా సూచించారు. ఈ పర్యటనలో డీఎం సివిల్ సప్లై జితేంద్రప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు




**కథలాపూర్, నవంబర్ 16(ప్రజాజ్యోతి):**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కథలాపూర్ ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు. కథలాపూర్ మండలం పోసానిపేట శివారు మూల మలుపు వద్ద వేములవాడ వెళ్లే రోడ్డుపై శనివారం రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలను తొలగించి కల్వర్టుకు పెయింట్, బారి కేడ్లు, రేడియం డ్రమ్స్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికే మండలంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని, రోడ్డు ప్రమాదం జరిగితే ఆ ఒక్కడికే కాదని, కుటుంబం మొత్తానికి ప్రమాదం అన్న సంగతి ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## - పేద కుటుంబాలకు అండగా నిలిచిన పథకాలు: ఎమ్మెల్యే సంజయ్





**మల్లాపూర్ నవంబర్ 15, ప్రజాజ్యోతి:**
వివాహ ఖర్చులతో ఇబ్బంది పడే పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి అండగా నిలిచిందని, అత్యవసర పరిస్థితుల్లో సీఎంఆర్ఎఫ్ సహాయం ప్రజలకు బాసటగా నిలుస్తోందని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు శనివారం మల్లాపూర్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి రూ.40,04,640 విలువైన 40 చెక్కులను అలాగే సీఎంఆర్ఎఫ్ రూ.3,98,000 విలువగల 20 చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "కుటుంబాల ఆర్థిక భారం తగ్గించే ఈ పథకాలు నిజమైన భరోసా అని ప్రజలకు అవస రమైన సమ యంలో చేరే సీఎంఆర్ఎఫ్ సహాయం మరెంతోమందికి బాసటగా మారుతోందని పేర్కొ న్నారు .అర్హులందరికీ సహాయక నిధి త్వరగా చేరేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గుగ్గిళ్ల రమేష్ గౌడ్,ఆర్ఐ రాజేష్,మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గౌరీ నాగేష్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్,దేవ మల్లయ్య,బిట్ల నరేష్,ఏనుగు వెంకటరెడ్డి,పెద్దిరెడ్డి లక్ష్మణ్,దళిత రాజు,కమల రమేష్,బైరి రాకేష్,మేకల సతీష్,గంగాధర్,జితేందర్, చిట్యాల నర్సయ్య,బిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి సంఘ సభ్యురాలికి బ్యాంకు రుణం అందించాలి

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజిఎం శ్రీలత

**మల్యాల ,నవంబర్ 15, ప్రజాజ్యోతి:**
అర్హులైన ప్రతి సంఘ సభ్యురాలికి బ్యాంకు రుణం అందించాలని వారి యొక్క ప్రగతికి తోడ్పడాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ జి ఎం శ్రీలత అన్నారు. మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్యాల బ్రాంచ్ పరిధిలోని వివోఏల తో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజాంబాద్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీలత మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం నాడు రుణ మేళ నిర్వహిస్తున్నందున అర్హత కలిగిన ప్రతి మహిళ సంగం సభ్యురాలుకు బ్యాంకు రుణాలను అందజేయాలని, రెండు రోజుల్లో సంఘాల డాక్యుమెంట్లు సమర్పించాలని వివిధ గ్రామాల నుండి హాజరైన వివోఏలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ కుమార్,



మల్యాల బ్రాంచ్ మేనేజర్ పాషా, ఏపిఎం దేవరాజ్, సీసీలు కృష్ణమోహన్ ,చిన్న మల్లయ్య, గంగరాజన్ ,అశోక్ సిబ్బంది లక్ష్మీనారాయణ ,సరిత పలు గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

# అయిలాపూర్‌లో మత్తు పదార్థాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం

## - యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టే దిశగా ముందడుగు

## - కోరుట్ల సీఐ సురేష్ బాబు






**కోరుట్ల,నవంబర్ 15 ప్రజాజ్యోతి**
కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అయిలాపూర్ గ్రామంలో నేడు గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు, యువత పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ బి.సురేష్ బాబు,ఎస్ఐ రామచంద్రం లు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి శారీరకంగా, మానసికంగా దెబ్బతినడానికి ప్రధాన కారణమని తెలిపారు. అలవాటు ఒక వ్యక్తిని కుటుంబం,సమాజం నుండి దూరం చేస్తుందని పేర్కొన్నారు ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ కొనుగోలు, అమ్మకం, రవాణా, వినియోగం వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉంటాయని గ్రామస్థులకు వివరి ంచారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో ఎవరైనా చిక్కుకుంటే తీవ్రమైన జరిమానాలు, జైలు శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. యువత మంచి మార్గంలో నడవాలని మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండి, క్రీడలు, విద్య, సేవా కార్యక్రమాల వంటి సత్ప్రవృత్తులు అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద కదలికలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

# కండ్లపల్లి మోడల్ స్కూల్లో ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల రూరల్, నవంబర్15,ప్రజాజ్యోతి..**
జగిత్యాల లోని కండ్లపల్లి మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టుకు మండల విద్యాధికారి దరఖాస్తుల ఆహ్వానించారు. దానికి సంబంధించిన ఇంటర్మీడియట్ లో 45,ఏఎన్ఎం 45,అదనపు అర్హతలు జి ఎన్ ఎం 5మార్క్స్ ,బిఎస్సి నర్సింగ్ 10 మార్క్స్ అని అర్హతలు ఆసక్తి ఉంటే జగిత్యాల కేజీబీవీ లో 18.11.25 వరకు అప్లై చేసుకోగలరని తెలిపారు.

# "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**నవంబర్ 17, న జరగబోయే చలో ఢిల్లీ కి సిద్ధంకండి.**

**ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా నాయకుల పిలుపు.**



**కోరుట్ల,నవంబర్ 15 ప్రజాజ్యోతి**
ఈనెల నవంబర్ 17,న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమానికి కి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల నుండి ఆయా గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నియోజకవర్గ, మండల ఇన్చార్జులు మరియు అనుబంధాల సంఘాల నాయకులు "చలో ఢిల్లీ" కార్యక్రమానికి సిద్ధం కావాలని జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, దుమాల గంగారం, కోరారు. "పద్మ శ్రీ" మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు జస్టిస్ సి.జె.ఐ. గవాయ్ మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిందితుని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని శ్రీనివాస్, గంగారం డిమాండ్ చేశారు. అలాగే రాజ్యాంగాన్ని ధిక్కరించి చట్టాలను లెక్కచేయకుండా మన పట్ల ఎవరు మనల్ని అవ మానించిన మన మీద దాడి చేసిన వారిని చట్టం ముందు దోషిగా దోషులుగా నిలబెట్టే విషయంలో వెనుకంజ వేసే ప్రసక్తి లేదని వీరు స్పష్టం చేశారు.. ఈ నెల 17,న"చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నాయకులు, ఇన్చార్జులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, దళిత సంఘాల నాయకులు, "చలో ఢిల్లీ "కి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, దూమల గంగారం, సురుగు శ్రీనివాస్,పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్, నక్క సతీష్ సంఘపు ముత్తు పొడిటి సునీల్, బెజ్జంకి రమేష్, దూమల గంగారాం, బొల్లె అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# బైక్ ఢీకొన్న కారు ,వ్యక్తి మృతి

**జగిత్యాల రూరల్, నవంబర్15,ప్రజాజ్యోతి..**



జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామం కు చెందిన ఒజ్జెల గంగాధర్ అనే వ్యక్తి తాటిపల్లి నుండి జగిత్యాలకు నిన్న సాయంత్రం 6:30 గంటలకు తన బైక్ మీద వస్తుండగా, తాటిపల్లి లోని శ్రీరామ రైస్ మిల్ సమీపంలో హెూండా కారు ఎదురుగావచ్చి ఢీకొట్టగా బలమైన రక్త గాయాలు కాగా, చికిత్స నిమిత్తం జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించి,ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం జగిత్యాల లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా ,చికిత్స పొందుతూ మరణించినాడు. ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.